# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 02-07.2026 నుండి 08-07-2026

**గత రెండు  రోజుల వాతావరణం**

గత రెండు  రోజులుగా వాతావరణం ప్రధానంగా పొడిగా, తీవ్రమైన ఎండలు మరియు వేడి గాలులతో కొనసాగింది. అయితే మధ్య మధ్యలో కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం కూడా నమోదైంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 28°C నుండి 29°C మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 23°C నుండి 24°C మధ్య నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన  సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు  28 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక**

**మొదటి రోజు** (**01/07/2026 08:30** గంటల నుండి  **02/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గంటకు 30–40 కి.మీ వేగంతో) కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు** (**02/07/2026 08:30** గంటల నుండి **03/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. బలమైన ఉపరితల గాలులు (గంటకు 40–50 కి.మీ. వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**మూడవ రోజు** (**03/07/2026 08:30** గంటల నుండి **04/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా  చోట్ల కురిసే అవకాశం ఉంది."  భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. బలమైన ఉపరితల గాలులు (గంటకు 40–50 కి.మీ. వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు** (**04/07/2026 08:30** గంటల నుండి **05/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా  చోట్ల కురిసే అవకాశం ఉంది."  భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. బలమైన ఉపరితల గాలులు (గంటకు 40–50 కి.మీ. వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**ఐదువ రోజు** (05/07/2026 08:30 గంటల నుండి 06/07/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, బలమైన ఉపరితల గాలులు (గంటకు 40–50 కి.మీ. వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**కూరగాయలు**

- వర్షాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, ఆరోగ్యవంతమైన మొక్కలను పొందేందుకు రక్షిత పరిస్థితుల్లో కూరగాయల నర్సరీలను ఏర్పాటు చేయాలి.
- నారు మొక్కలు త్వరగా పెరగడానికి అధిక మోతాదు నత్రజని ఎరువులను వాడటం లేదా అధిక నీటి తడులు ఇవ్వడం లాంటి ప్రయత్నాలు చేయరాదు. నర్సరీ మడుల్లో నీరు నిల్వ లేకుండా సరైన డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి. నీరు నిల్వ ఉండటం వల్ల నారు కుళ్ళు తెగులు, ఎండు తెగులు వంటి తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.
- నారు కుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ @2.5 గ్రా./లీ లేదా మెటలాక్సీల్@2 గ్రా./లీ పిచికారీ చేయాలి
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- నారు మొక్కలు పీకడానికి 7-10 రోజుల ముందుగా క్రమక్రమంగా నీటి తడులు తగ్గించుట వలన నారు దృఢంగా తయారవుతుంది.
- మిరప
    - ➢ లోతైన దుక్కి చేసి, బాగా కుళ్లిన పశువుల ఎరువు, వేపపిండి మరియు ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవ నియంత్రణ కారకాలను నేలలో కలపడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి నేల ద్వారా వ్యాపించే వ్యాధులు తగ్గుతాయి.
    - ➢ ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేసి, విత్తన శుద్ధి చేపట్టి, సరైన నీటి పారుదల కల్పించడం ద్వారా నారుకుళ్ళు తెగులు మరియు అధిక వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు.

పండ్లు

- **మామిడి**
    - ➢ చెట్ల మధ్యలో అంతరపంటగా జనుము లేదా జీలుగ 10 కిలోలు ఎకరానికి చొప్పున వేసి పూతదశ కన్నా ముందే భూమిలో కలియ దున్నాలి.
    - ➢ 10 సంవత్సరాల వయసుగల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువులు (సుమారు 50 కిలోలు) ప్రతి చెట్టు పాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 1500 గ్రా యూరియా + 4000 గ్రా SSP + 1000 గ్రా పోటాష్పేసుకోవాలి (MOP). కత్తిరింపులు చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులు వేయకూడదు.
    - ➢ ఆకుగూడు కట్టు పురుగుల గూళ్ళను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ/లీ లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా/లీ. పిచికారీ చేయాలి.
- **జామ** - టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి అనంతరం ల్యాంబ్డా సైహలోత్రిన్ .@ 0.5—1.0 మి మాంకోజెబ్ + కార్బెండాజిమ్ + లీటరు/.లీ.@ 2 గ్రాలీటరు చొప్పున/. కలిపి పిచికారీ చేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
    - ➢ తగినంత వర్షం పడకపోతే, నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ బాగా పెరగడానికి నీటి పారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
    - ➢ బత్తాయిలో మంగు నివారణకు, ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.
    - ➢ నిమ్మలో సిట్రస్క్యాంకర్/గజ్జి తెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1 g10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- **నేరేడు** - చెట్ల అడుగుభాగంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. అధిక తేమ కారణంగా వచ్చే పురుగులు, వ్యాధులను క్రమం తప్పకుండా పరిశీలించాలి. వర్షం లేని సమయంలో మాత్రమే సిఫార్సు చేసిన పోషకాలను అందించాలి.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**
  - అడపా దడపా నుండి నిరంతర వర్షాలు లేదా అధికఉష్ణోగ్రతలు ఉండే ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, పసుపు రైతులు పంట పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది.
  - నీరు నిలవడం వల్ల దుంపలు కుళ్ళిపోతాయి కాబట్టి, సరైన నీటిపారుదల ఉండేలా చూసుకోండి మరియు భారీవర్షాలు కురిసినప్పుడు నిలిచిపోయిన అదనపు నీటిని వెంటనే తొలగించండి.
  - ఎకరానికి 8 - 10 మంది కూలీలను ఉపయోగించి ఒకసారి చేతితో కలుపు తీయండి.
  - వర్షపాతం పరిమాణం మరియు విస్తరణను బట్టి 1 - 3 సార్లు నీటి పారుదల అందించండి
- **అల్లం**
  - అడపా దడపా నుండి నిరంతర వర్షాలు లేదా అధిక ఉష్ణోగ్రతలు ఉండే ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, అల్లం రైతులు పంట పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది.
  - నీరు నిలవడం వల్ల దుంపలు కుళ్ళిపోతాయి కాబట్టి, సరైన నీటిపారుదల ఉండేలా చూసుకోండి మరియు భారీవర్షాలు కురిసినప్పుడు నిలిచిపోయిన అదనపు నీటిని వెంటనే తొలగించండి.
  - ఎకరానికి 8 - 10 మంది కూలీలను ఉపయోగించి ఒకసారి చేతితో కలుపు తీయండి.
  - వర్షపాతం పరిమాణం మరియు విస్తరణను బట్టి 1 - 3 సార్లు నీటి పారుదల అందించండి

- **అలొవెరా** - సక్కర్లను 60 X 60 సెం.మీ. లేదా 60 X 45 సెం.మీ. దూరంలో నాటాలి. నాటే ముందు సక్కర్లను 0.1% కార్బెండాజిమ్ (1—2 గ్రా./లీటరు నీరు) ద్రావణంలో 5 నిమిషాలు ముంచి పొలంలో నాటాలి. "IC111271, IC111269, IC111280" వంటి రకాలు అనుకూలం. CIMAP, లక్నో విడుదల చేసిన **'AL-1'** రకం కూడా సాగుకు అనువైనది.
- **అశ్వగంధ** - భారీ వర్షాల సమయంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలి. ఆకుమచ్చ (Leaf blight), డైబ్యాక్ వ్యాధులు కనిపిస్తే డైథేన్ M-45 (2—3 గ్రా./లీటరు నీరు) పిచికారీ చేయాలి. వేరు/కాలర్ కుళ్లు వ్యాధి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (2.5—3 గ్రా./లీటరు) లేదా సాఫ్ (2.5 గ్రా./లీటరు) వాడాలి.
- **లెమన్‌గ్రాస్** - కోత అనంతరం నేలపై 10—15 సెం.మీ. ఎత్తులో మిగిలిన మొక్క భాగాలను నాటే పదార్థంగా ఉపయోగించవచ్చు. లేకపోతే ఎకరానికి 20,000—22,000 కొత్త సక్కర్లు (స్లిప్స్) నాటడానికి సిద్ధం చేసుకోవాలి.
- **జెరానియం** - కొత్త తోటల స్థాపనకు Algerian, Reunion, IIHR-8, Kodaikanal-1 మరియు Egyptian వంటి రకాలను ఉపయోగించడం మంచిది.
- **ధనియాలు** - పొలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన పారుదల ఏర్పాటు చేయాలి. కలుపు మొక్కలను తొలగిస్తూ, శిలీంధ్ర (ఫంగల్) వ్యాధులను గమనించాలి. కోతకు వచ్చిన పంటను వర్షం లేని సమయంలో కోసి, బాగా ఎండబెట్టి నిల్వ చేయాలి.
- **మెంతులు** - పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. కలుపు మొక్కలను తొలగించి, ఆకుమచ్చ వంటి శిలీంధ్ర వ్యాధులను పరిశీలించాలి. వర్షం లేని సమయంలో కోత చేసి, మొక్కలను బాగా ఎండబెట్టిన తర్వాత నిల్వ చేయాలి.

- **ఆయిల్ పామ్**

  - వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యగా, ప్రొపికోనాజోల్ డైఫెనోకోనాజోల్ +@ 1 మిలీటర్ లేదా /.లీ. మాంకోజెబ్ + కార్బెండాజిమ్@ 3 గ్రా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ + లీటర్/.@ 2 గ్రాలీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని /. సితయారు చే, మొక్క మొవ్వు భాగం, గెలలపై మరియు పాదు భాగంలో బాగా తడిచేలా పిచికారీ చేయాలి.
  - కొమ్ము పురుగు నివారణకు, 20 గ్రాముల నాప్తలీన్ గుళికలను రంధ్రాలు చేసిన కవర్లు లేదా సీసాల్లో ఉంచి మొవ్వు భాగంలో ఉంచాలి.
  - రుగోస్ స్పైరలింగ్ తెల్లదోమను సమర్థవంతంగా అరికట్టడానికి, లీటరు నీటికి R55 లేదా ఇసారియా ఫ్యూమోసోరోజియా 5 మి + .లీ.5 గ్రాముల సర్ఫ్ పౌడర్ కలిపి, హై వాల్యూం స్ప్రేయర్ ద్వారా గ్రామంలోని రైతులందరూ ఒకేసారి పిచికారీ చ (సమిష్టిగా) చేయాలి.

**పూలు**

**పూల రైతులకు పంట సలహా**

- **నీటిపారుదల మరియు మురుగునీటి పారుదల** - తగినంత వర్షం కురిస్తే నీటిపారుదల చేయవద్దు.పొలాలలో, ముఖ్యంగా గులాబీ, చామంతి, మల్లె మరియు బంతి పొలాలలో నీరు నిలవకుండా సరైన మురుగునీటి పారుదల ఉండేలా చూసుకోండి.భారీ వర్షాలు కురిసే ముందు మురుగునీటి కాలువలను శుభ్రం చేసుకోండి.
- **తెగుళ్లు మరియు వ్యాధుల నిర్వహణ** - అధిక తేమ బూడిద తెగులు, ఆకుమచ్చ, ఎండు తెగులు మరియు వాడిపోవడం వంటి శిలీంధ్ర వ్యాధులకు అనుకూలంగా ఉంటుంది.పొలాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి మరియు వ్యాధి సోకిన మొక్క భాగాలను తొలగించండి.మొక్కల మధ్య తగినంత దూరం పాటించండి మరియు గాలి ప్రసరణను మెరుగుపరచడానికి పైనుండి నీటిపారుదల (ఓవర్‌హెడ్ ఇరిగేషన్) చేయవద్దు.రక్షిత సాగులో, తేమను తగ్గించడానికి వర్షాలు లేని కాలంలో పక్క గాలి ప్రసరణ మార్గాలను తెరిచి ఉంచండి.

**పంటల వారీగా సిఫార్సులు**

- **చామంతి** - ప్రధాన పొలంలో నేల తయారీ మరియు 30x30 సెం.మీ. దూరంలో ఒక నెల వయస్సు గల కాండం ముక్కలను (cuttings) నాటడం. ఫిబ్రవరి-మార్చి వరకు నిరంతరంగా పూల సరఫరా ఉండేలా చూసుకోవడానికి, సెప్టెంబర్ వరకు ప్రతి నెలా వీటిని నాటవచ్చు.
- **బంతి** - మొక్కలు 4-5 ఆకుల దశలో ఉన్నప్పుడు ప్రధాన పొలంలో 60x45 సెం.మీ. దూరంలో నాటాలి. మార్కెట్‌కు నిరంతరంగా పూల సరఫరా కోసం 15-20 రోజుల వ్యవధిలో దశలవారీగా నాటడం చేపట్టాలి.